క్లుప్తంగా

సూచనలు పాటిస్తే తల్లీబిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

చీరాల టౌన్: వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తే ప్రసవాలు సాధారణంగా జరగడంతో పాటుగా తల్లీబిడ్డ ఆరోగ్యంగా జీవిస్తారని పీహెచ్‌సీ వైద్యురాలు శ్రీదేవి సూచించారు. శుక్రవారం మండలంలోని ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకంలో గ్రామంలోని గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు 20 రోజులకు ఒకసారి విధిగా వైద్యుల వద్ద సేవలు పొందాలన్నారు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతో పాటుగా పాలు, గుడ్లు, ఆకుకూరలు, బెల్లం విధిగా రోజువారీ ఆహారంలో ఉండాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మోక్షవాణి, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పండుగకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

చీరాల అర్బన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం చీరాల ఆర్టీసీ డిపో నుంచి హైద్రాబాద్‌కు ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ జే.శ్యామల శుక్రవారం తెలిపారు. చీరాలకు హైద్రాబాద్ నుంచి గత మూడు రోజులుగా పది సర్వీసులను నడిపామన్నారు. అలానే సంక్రాంతి పండుగ సెలవుల అనంతరం హైద్రాబాద్‌కు చీరాల నుంచి ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పౌష్టికాహారంతో రక్తహీనత దూరం

బల్లికురవ: రక్త హీనత లేకుండా బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికల ఆరోగ్యాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ కార్యాలయ టీమ్ మెంబర్ చైతన్య వెల్లడించారు. శక్రవారం మండలంలోని గుంటుపల్లి పీహెచ్‌సీలో 20 సచివాలయాల్లోని ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాలీసు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టారు. రక్త హీనతలేకుండా హెచ్‌డీ పరీక్షలతో పాటు ఐరన్ మాత్రలు పంచాలని చైతన్య కోరారు. సమావేశంలో రమీజ్ అహమ్మద్, సూపర్ వైజర్ శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

మల్లాయపాలెంలో పొట్టేళ్ల ప్రదర్శన


పోటీల్ల ప్రదర్శనకు సిద్ధమైన మైదానం

బల్లికురవ: మండలంలోని మల్లాయపాలెంలో శనివారం జిల్లా స్థాయిలో జరిగే పొట్టేళ్ల పందెపు పోటీలకు మైదానాన్ని సిద్ధం చేసినట్లు నిర్వాక కమిటీ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల్లో ప్రథమ బహుమతిగా రూ. 20 వేలు గ్రామ మాజీ సర్పంచ్ అబ్బారెడ్డి బాలకృష్ణ, రెండో బహుమతి రూ.15 వేలు, మూడో బహుమతి రూ. 10 వేలు జూపల్లి రామయ్య, నాల్గో బహుమతి రూ. 5 వేలు ఎం. వెంకటేశ్వర్లు అందజేస్తున్నట్లు కమిటీ వివరించారు.

హోరాహోరీగా ఎడ్ల బలప్రదర్శన

పర్చూరు: అన్నంభొట్లవారిపాలెం గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గొట్టిపాటి హనుమంతరావు మెమోరియల్ ఆధ్వర్యంలో 35వ జాతీయస్థాయి బండలాగు ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి. పోటీల్లో పాల్గొన్న ఎడ్ల జతలు నువ్వా నేనా అన్నట్లు పోటీ పడుతున్నాయి. శుక్రవారం రాత్రి పాలపళ్ల విభాగానికి బండలాగు పోటీలను నిర్వహించగా, మొత్తం 21 కోడెలు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కోడెలు పది నిమిషాల్లో ఐదు క్వింటాళ్ల బరువున్న బండను లాగాయి. ప్రస్తుతం పోటీలు కొనసాగుతున్నాయి. 14వ తేది శనివారం సాయంత్రం 2 పళ్లవిభాగంలో పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గోరంట్ల భాస్కరరావు తెలిపారు.

విజేతలకు బహుమతుల పంపిణీ


బహుమతులు అందజేస్తున్న వాసవిక్లబ్ ప్రతినిధులు

అద్దంకి రూరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా వాసవి క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ ఉమ అన్నపూర్ణ విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక గీతా మందిరంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, భగవద్గీత పోటీలు నిర్వహించారు. ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా చిన్నారులకు భోగి పండ్లు పోశారు. కార్యక్రమంలో పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, శైలజ, ఆత్మకూరి ఆంజనేయులు, శిరీష, ఉడత్తు ఆదినారాయణ, విజయలక్ష్మీ, పాల్గొన్నారు.

ఆమంచి కృష్ణమోహన్‌కు ఘన స్వాగతం

- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమంచి కృష్ణమోహన్


టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి జ్ఞాపికను బహూకరిస్తున్న నాయకులు

పర్చూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు తీసుకొని తొలిసారిగా నియోజకవర్గానికి వచ్చిన ఆమంచి కృష్ణమోహన్‌కు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. పర్చూరు బొమ్మల సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి, అంబేడ్కర్ విగ్రహాలకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యన్నారాయణ, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ మార్కెటింగ్, సహకార సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఆమంచి కృష్ణమోహన్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రామనాథం బాబు పాల్గొని పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనరు కఠారి అప్పారావు, ఇంకొల్లు మండల కన్వీనరు బండారు ప్రభాకరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు తోకల కృష్ణమోహన్, మాజీ ఎంపీపీ కోట హరిప్రసాద్, సంగీత నృత్య అకాడమీ డైరెక్టరు వై.హరిప్రసాద్, ఉపసర్పంచ్ గాదె సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు అడపా సుధాకరరెడ్డి, ఉప్పలపాటి అనీల్, మాజీ ఏఎంసీ చైర్మన్ పోలూరి శివారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారంచేడు: వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్తగా నూతనంగా బాధ్యతలు స్వీకరించడానికి పర్చూరు వెళ్తున్న చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌కు కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పోలీస్టేషన్ సమీపంలోని కల్యాణ మండపం వద్ద ఆమంచికి దగ్గుబాటి రామకృష్ణ ఆధ్వర్యంలో గజమాలతో ఘన సత్కారం చేయగా, మాజీ జెడ్పీటీసీ దగ్గుబాటి నాగజ్యోతి హారుతులు ఇచ్చారు. కాలువ సెంటర్ వద్ద జెడ్పీటీసీ సభ్యురాలు ఎం. రజనీశ్రీనివాసరావు ఆమంచికి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతుల సునీతలకు వీర తిలకంతో హారతులు ఇచ్చారు. సుమారు 100 కార్లు, 500 ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా తరలివెళ్లారు. పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరాంప్రసాద్ ఆధ్వర్యంలో జువ్వా యూత్ పేరుతో టీషర్టులు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్రపాటి అనీల్, పాపారావు, యార్లగడ్డ శ్రీకాంత్, ముల్లా నూర్‌అహ్మద్, కారుమూడి సుబ్బారెడ్డి, యర్రం లక్ష్మారెడ్డి, గోగినేని సతీష్‌బాబు, కొడాలి మోహనకృష్ణ, సుబ్బారావు పాల్గొన్నారు.


కారంచేడులో ఆమంచిని గజమాలతో ఆహ్వానం పలుకుతున్న ఎంపీపీ వాసుబాబు


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రులు, ఎంపీలు, టీటీడీ చైర్మన్, ఆమంచి

వేటపాలెం: పర్చూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిగా మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ బాధ్యతల స్వీకరణ సభకు పందిళ్లపల్లి నుంచి భారీ ర్యాలీగా శుక్రవారం తరలివెళ్లారు. దాదాపు 50 కార్లు, 200 వందల బైక్‌లతో బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ సునీత, పోతుల సురేష్ కలసి పర్చూరు తరలి వెళ్లారు. ర్యాలీగా వెలుతున్న ఆమంచికి వేటపాలెం సెంటర్‌లో అభిమానులు క్రేన్ సహాయంతో గజమాల వేశారు.

మార్టూరు: నూతలపాడులో శుక్రవారం జరిగిన ఆమంచి బహిరంగ సభకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మార్టూరు, వలపర్ల, కోనంకి, దరిశి, ద్రోణాదుల, రాజుపాలెం తదితర గ్రామాల నుంచి సుమారు 200 ద్విచక్రవాహనాలు, 40 కార్లలో నాయకులు బయలుదేరి వెళ్లారు.

యద్దనపూడి: మండలంలోని ఆయా గ్రామాల నుంచి 85 కార్లు, 400 ద్విచక్రవాహనాలతో ఆయా గ్రామాల నుంచి ర్యాలీగా ఆమంచి నిర్వహిస్తున్న బహిరంగా సభకు వెళ్లారు. జెడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ, ఎంపీపీ పులగం రజని, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు వెళ్లిన వారిలో ఉన్నారు.


మార్టూరులో పాదయాత్రగా బయలు దేరిన నాయకులు


వేటపాలెంలో గజమాలతో ఆమంచి, సునీత, బీదమస్తాన్‌రావుని సత్కరిస్తున్న అభిమానులు

మరలా జగనన్నే సీఎం కావాలి


లబ్ధిదారుడితో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

- రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య

అద్దంకి: ప్రజా రంజక పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరలా సీఎం కావాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం ఆయన పట్టణంలోని నాలుగో సచివాలయ పరిధిలోని 8వ వార్డులో మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులు వెంటనే సంబంధిత కారణాన్ని తెలుసుకోవాలన్నారు. ఏ కారణం లేకుండా పథకాలు నిలిచిపోవని చెప్పారు. ఎక్కడైనా అర్హులకు అన్యాయం జరిగితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. చంద్రబాబు, పవన్ కలిసి ఒకటైనా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న జగన్ మోహన్‌రెడ్డి స్థానాన్ని చెరిపేయలేరని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా అద్దంకిలోనూ రాష్ట్రంలోనూ వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేశు పద్మేశ్, కౌన్సిలర్లు, కో అప్షన్ మెంబర్లు, వలంటీర్లు, అధికారులు, పట్టణ నాయకులు, మున్సిపల్ కమిషనర్ టీ రవికుమార్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్‌ను సత్కరించిన నాయకులు


వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న కారంచేడు నాయకులు

కారంచేడు: నూతలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపం నిర్మాణం కోసం భూమిపూజ చేయడానికి వచ్చిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని మండలంలోని పలు గ్రామాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలశారు. మండలంలోని కొడవలివారిపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కొసరాజు సురేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు వైవీని కలసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్

- రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య


పోటీలను ప్రారంభిస్తున్న కృష్ణచైతన్య

జే.పంగులూరు: ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇచ్చే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సంక్రాంతి సందర్భంగా గురువారం పంగులూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి సభ్యుడు బాచిన చెంచుప్రసాద్, ఎంపీపీళ్ల నాగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు రాయిని ప్రమీల, మండల అభివృద్ధి కమిటి అధ్యక్షుడు ఆర్ వెంకట సుబ్బారావు, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం రామారావు పాల్గొన్నారు.

ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు


మాట్లాడుతున్న ఆర్‌బీకే చైర్మన్ శ్రీనివాసరావు

వేటపాలెం: ఆర్బీకేల ద్వారా రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేస్తామని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు తెలిపారు. మండలం పరిధిలోని రామన్నపేట రైతు భరోసా కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆర్‌బీకే చైర్మన్ మాట్లాడుతూ రాజు బంగారు పంట కాలవ పూడిక తీత పనులు చేశామని తెలిపారు. కౌలు రైతులకు సాగు హక్కు పత్రాలు, ధాన్యం కొనుగోలు కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏవో ఐ కాశీవిశ్వనాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధుల చట్టాలపై అవగాహన


మాట్లాడుతున్న ప్యానల్ అడ్వకేట్ రామకృష్ణారెడ్డి

చీరాల రూరల్: వృద్ధులు చట్టాలపై అవగాహన కలిగి ఉంతే వారికున్న హక్కులు సాధించుకోగలుగుతారని ప్యానల్ అడ్వకేట్ ఆసాది రామకృష్ణారెడ్డి అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ చీరాల ఆధ్వర్యంలో శుక్రవారం హారిస్‌పేటలోగల భవాని మహిళా మండలిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానెల్ అడ్వకేట్లు రామకృష్ణారెడ్డి, స్నేహ మాట్లాడారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, చిన్న కుటుంబ వ్యవస్థ గురించి వారు విశదీకరించారు. మూడు లక్షల్లోపు వార్షికాదాయం ఉన్నవారు న్యాయపరమైన సమస్యలతో బాధపడుతున్నట్లయితే మండల న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించినట్లయితే ఉచిత న్యాయ సహాయం అందిస్తామని వారు వెల్లడించారు. సదస్సులో పారా లీగల్ వలంటీర్ కట్టా శ్రీనివాసరావు, మహిళా మండలి ప్రతినిధి నాగేశ్వరమ్మ, డాక్టర్ సజ్జా లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


వెంకయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పూర్వ విద్యార్థులు

మార్టూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని కోలలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1995–96 పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం సమావేశమయ్యారు. సుమారు 28 ఏళ్ల తరువాత కలుసుకున్న నాటి విద్యార్థులు తమ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. అరిగెల వెంకయ్య మాస్టారు విగ్రహం వద్ద పూర్వ విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు.

వీనుల విందుగా గాత్ర కచేరి


కీర్తనలు గానం చేస్తున్న మృదుల అశ్విన్

చీరాల అర్బన్: చైతన్యభారతి ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు ముంతావారిసెంటర్‌లోని ఎస్‌వీఎస్‌అండ్‌ఎస్‌జేఆర్ కల్యాణ మండపంలో ఘనంగా జరుగుతున్నాయి. ఆరాధనోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి కేరళకు చెందిన మృదుల అశ్విన్ ఆలపించిన కర్ణాటక శాస్త్రీయ గాత్ర సంగీత కచ్చేరి నిర్వహించారు. గాత్ర కచేరికి హైద్రాబాద్‌కు చెందిన కొమాండూరి అనంత శౌరిరాజన్ వయోలిన్‌ను, విజయవాడకు చెందిన కందుల అనిల్‌కుమార్ మృదంగాన్ని, తాడేపల్లిగూడేనికి చెందిన సరస్వతుల హనుమంతరావు ఘటం సహకారాన్ని అందించారు. కార్యక్రమాలను చైతన్యభారతి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పోలవరపు వెంకటేశ్వరప్రసాద్, భాగి నారాయణశాస్త్రిలు పర్యవేక్షించారు. గాత్రకచ్చేరికి సంగీతాభిమానులందరూ హాజరై తిలకించారు.

పారిశుద్ధ్య సిబ్బందికి కానుకలు


నిత్యావసర వస్తువులు అందజేస్తున్న బ్రహ్మానందరెడ్డి

చినగంజాం: ప్రభుత్వ ఆశయ సాధనలో పంచాయతీ సిబ్బంది భాగస్వాములు కావాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, కొత్తపాలెం సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపాలెం పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి పండుగ సందర్భంగా యూనిఫాం, నిత్యావసరాలు, కూరగాయలు ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బాబురావు, వీఆర్వో రాధిక, వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ క్రాంతి కుమార్, కోట సుబ్బరామరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వలంటీర్‌లు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన కందిపప్పు అందించాం


అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలన చేస్తున్న గోడౌన్ డీటీ మాధవి

చీరాల: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రైస్ కార్డుదారులకు కందిపప్పు, చక్కెర, ఉచితంగా బియ్యం అందజేశాం.. అయితే ఓ పత్రికలో కందిపప్పు ఉడకడం లేదని నాణ్యమైనవి ఇవ్వడం లేదని రాయడంలో వాస్తవం లేదని గోడౌన్ డిప్యూటీ తహసీల్దార్ మాధవి తెలిపారు. శుక్రవారం ఆమె పలు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు, రైస్ కార్డుదారులకు నాణ్యమైన కందిపప్పునే ప్రభుత్వం అందించిందన్నారు. ప్రభుత్వం అందించిన కందిపప్పు బాగానే ఉడుకుతున్నాయని తాను స్వయంగా పరిశీలించానన్నారు. నాణ్యతపై అవాస్తవాలు ప్రచురించడం దారుణమని గోడౌన్ డీటీ అన్నారు.

రెండు బైకులు ఢీ, ఇరువురికి తీవ్రగాయాలు

మేదరమెట్ల: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈఘటన కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల–దైవాలరావూరు రోడ్డులోని గ్యాస్ గొడేన్ సమీపంలో శుక్రవారం జరిగింది. గాయపడిన వారు రావినూతల గ్రామానికి చెందిన వారుగా స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

పూజ సామగ్రి కోసం వచ్చిన పూజారికి గాయాలు

మార్టూరు: దేవుడి పూజకు అవసరమైన సామగ్రి కొనుగోలు కోసం వెళ్లి రోడ్డు ప్రమాదంలో పూజారి గాయపడ్డాడు. ఈఘటన శుక్రవారం మార్టూరులో రాత్రి జరిగింది. 108 సిబ్బంది వివరాల మేరకు.. ద్రోణాదుల గ్రామానికి చెందిన మూలం రాజు అరుణ్‌కుమార్ బబ్బేపల్లి శివాలయంలో పూజారిగా పనిచేస్తున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆలయంలో అవసరమైన పూజా సామగ్రి కోసం తన బైక్ పై మార్టూరుకు వచ్చాడు. స్థానిక పోలీసు స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డులో ఆటో ఢీకొట్టడంతో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. 108 సిబ్బంది క్షతగాత్రుడిని గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

అద్దంకి: పేద విద్యర్థులకు చేయూతనివ్వడం ద్వారా ప్రతిభ కలిగిన విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు ఇచ్చినట్లు అవుతుందని గద్దూరుకు చెందిన సాయి తేజ మెమోరిల్ ట్రస్ట్ చైర్మన్ వెంకట అజయ్ అన్నారు. పట్టణంలోని విశ్వ బ్రాహ్మణ సంఘ కార్యాలయంలో శుక్రవారం పేద విద్యార్థి కొండాచారి కుమార్తె సాహితికి బీఎస్సీ నర్సింగ్ కోర్సు ఫీజు రూ.10 వేలు ఉచితంగా అందజేశారు. ఎర్రన వెల్ఫేర్ సొసైటీ సభ్యుడు మాకినేని తిరుమలరావు, తిరుమలరావు, నాగ శ్రీనివాస్, శ్రీనివాసాచారి, పట్టణ అధ్యక్షుడు బ్రహ్మానందం పాల్గొన్నారు.

ఈ–కేవైసీ, ఈ–క్రాప్ బుకింగ్‌లు తప్పనిసరి


కారంచేడులో మాట్లాడుతున్న ఏడీఏ మోహనరావు

కారంచేడు: రబీ పంటల సాగులో ప్రతి రైతు తాము సాగు చేసిన పంట వివరాలను తప్పనిసరిగా ఈ–క్రాప్ బుకింగ్‌తో పాటు, ఫిబ్రవరి 15వ తేదీ లోగా ఈ–కేవైసీలు చేయించుకోవాలని పర్చూరు ఏడీఏ ఎస్ మోహన్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో నిర్వహించిన మండల వ్యవసాయ సలహామండలి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పీఎం కిసాన్ ఈ–కేవైసీ చేయించుకోని రైతులు కూడా ఈ నెల 15వ తేదీలోగా చేయించుకోకపోతే 13వ విడత నగదు జమకావని పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బంది కూడా వ్యవసాయ నమోదులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వలంటీర్లు ఆర్‌బీకేల వద్ద జరిగే పంట నమోదులు, ఈ–కేవైసీలను చేయించడానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు పీ సుశీలాదేవి, ఏవో కే శివనాగ ప్రసాద్, వీఆర్‌ఓలు, వీఏఏలు, వీహెచ్‌ఏలు, ఆర్‌బీకేల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

లారీ ఢీ, అన్నాచెల్లెళ్లకు గాయాలు


క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేస్తున్న 108 సిబ్బంది

యద్దనపూడి: ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొనడంతో అన్నాచెల్లెళ్లకు తీవ్రగాయాలయ్యాయి. ఈఘటన మండలంలో దాతపూడి సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది వివరాల మేరకు.. గుంటూరు శారదా కాలనీకి చెందిన అన్నాచెల్లెలు అల్లాడి దుర్గారావు, తులశమ్మలు సంక్రాంతి పండుగ కోసం దొనకొండలో ఉన్న బంధువుల ఇంటికి ద్విచక్రవాహనంపై బయలు దేరారు. దాతపూడి సమీపంలో యలమంచిలి కోల్డ్ స్టోరేజ్ వద్దకు రాగానే వీరి బైక్‌ను వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టింది.

ప్రమాదంలో అల్లాడి దుర్గారావు రెండు కాళ్లు విరగ్గా, చేయి, తలకు తీవ్రగాయాలయ్యాయి. చెల్లెలు తులశమ్మకు స్వల్పగాయాలు కాగా చిలకలూరిపేట వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రుడిని గుంటూరు వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు.

ముగిసిన కబడ్డీ పోటీలు


బహుమతి అందజేస్తున్న గ్రామ పెద్ద

బల్లికురవ: సంక్రాంతి సందర్భంగా మండలంలోని కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగుతున్న కబడ్డీ పోటీలు శుక్రవారం సాయంత్రంతో ముగిశాయి. మొదటి బహుమతిని కొప్పెరపాడు ఉన్నత పాఠశాల సీనియర్స్ జట్టు కైవసం చేసుకోగా రూ. 7,116ను ఎం ప్రసాద్, రెండో బహుమతి ఆదే పాఠశాలలోని జూనియర్స్ జట్టుకు కామినేని తేజ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రూ.5,116ను మూడో బహుమతి రామాంజనేయపురం జట్టుకు గుర్రాల శ్రీనివాసరావు రూ.3,116, బెస్ట్ రైడర్‌గా గుంటుపల్లి కౌశిక్ రూ.1116, బెస్ట్ డిఫెండర్‌గా మక్కెన సాయికి రూ. 1116 అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బహుమతి దాతలు పీఎంసీ చైర్మన్ దమ్ము అంజయ్య సభ్యులు పాల్గొన్నారు.